News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :363 | ఖమ్మం | ఆదివారం ఫిబ్రవరి 16, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## ఆదివారం ఆగమాగం

**చికెన్ తినేందుకు భయపడుతున్న జనం**

- చికెన్ తినేందుకు భయం
- మండుతున్న మటన్ ధర
- ముక్కలేకుండానే ముద్ద?
- పప్పు చారు.. పచ్చిపులుసే గతి
- హెూటళ్లలో తగ్గిన బిర్యానీ సేల్స్



వివరాలు 2లో..



హైదరాబాద్: ఆదివారం వచ్చిందంటే చాలు.. ముక్క ఉడకాల్సిందే..! అది గాంధీ జయంతి రోజైనా.. రిపబ్లిక్ డే అయినా ఏదో ఓ రూపంలో చికెన్ తినటం పరిపాటి. చికెన్ సెంటర్లు బంద్ ఉంటే ముందే తెచ్చి పెట్టుకొంటారు. అయితే ఈ ఐతారం పప్పు చారు.. పచ్చిపులుసే గతయ్యేలా ఉంది. ఒక్క హైదరాబాద్ లోనే ప్రతి రోజూ 10 లక్షల కిలోల చికెన్ వినియోగమవుతోంది.

## కేబినెట్ విస్తరణపై చర్చించలే

**పీసీసీ కార్యవర్గంపైనా మాట్లాడలే**

**బడ్జెట్ సెషన్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు**

**కులగణన దేశానికే బెంచ్ మార్క్**

**పార్టీ ఫిరాయింపులపై కోర్టే ఫైనల్**

ఉప ఎన్నికలు వస్తాయో.. రావో కేటీఆర్ చెప్పేస్తే ఎలా

**ప్రధానిని వ్యక్తిగతంగా కించపర్చలే.. ఉన్నదే చెప్పాను**

వివరాలు 2లో..

డిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్

**సూర్యాపేట సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించిన రేవంత్ రెడ్డి**



### ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట.. 18 మంది మృతి




ఢిల్లీ: కుంభమేళాకు వెళ్లే ప్రయాణికులు పోటెత్తడంతో శనివారం రాత్రి న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో తొక్కిసలాట జరిగి 18 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. మృతుల్లో 11 మంది మహిళలు, నలుగురు చిన్నారులున్నారు. 14, 15 ప్లాట్‌ఫాంలపై ఈ దుర్ఘటన జరిగింది. ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు.

వివరాలు 2లో..

### ఒక బీసీ ప్రధానిగా రాణిస్తుంటే అగ్రవర్ణాలు జీర్ణించుకోలేకపోతున్నాయి

**రేవంత్ రెడ్డిపై ఆర్.కృష్ణయ్య ఆగ్రహం**



వివరాలు 2లో..

- మోదీ కన్వర్టెడ్ బీసీ అన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఆర్.కృష్ణయ్య
- రిజర్వేషన్లను పక్కదారి పట్టించేందుకే మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారన్న ఎంపీ
- మోదీ కులం గురించి మాట్లాడినందుకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్

### వైకాపా నేత వల్లభనేని వంశీ ఫోన్ ఎక్కడ..?

**కిడ్నాప్ కేసులో అదే కీలకం**

- వల్లభనేని వంశీ కేసులో దర్యాప్తు ముమ్మరం... హైదరాబాద్ లోని నివాసంలో సోదాలు
- విజయవాడ నుంచి హైదరాబాద్ కు వచ్చిన రెండు పోలీసు బృందాలు
- 'మై హెూం భుజ'లోని వంశీ నివాసంలో సోదాలు
- వంశీ మొబైల్ లో కీలక ఆధారాలు ఉన్నాయని భావిస్తున్న పోలీసులు

వివరాలు 2లో..



## గిరిజన చట్టాలను కాపాడతాం

**మరిన్ని రాజకీయ అవకాశాలు కల్పిస్తాం**

**'సంత్ సేవాలాల్ మహరాజ్'కు చంద్రబాబు నివాళి**



సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతామని, గిరిజన చట్టాలను కాపాడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఎస్టీలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ చర్యలు చేపట్టారని, ఆయన స్ఫూర్తితోనే వారికి రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పించి అండగా నిలిచామని గుర్తుచేశారు. బంజారాల

వివరాలు 2లో..



### ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్



- విజయవాడలో యుఫోరియా మ్యూజికల్ నైట్
- ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- హాజరైన పవన్ కళ్యాణ్
- టికెట్ కొనకుండా వచ్చినందుకు గిల్టీగా ఉందని వెల్లడి
- వేదికపైనే భారీ విరాళం ప్రకటించిన వైనం

వివరాలు 2లో..

### ముగ్గురు మంత్రులు ఉండి కూడా వేస్ట్... రాజీనామా చేయాలి

- ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలన్న కవిత
- అభివృద్ధిలో వీరు చేసిందేమీ లేదని విమర్శ
- టీడీపీ, బీజేపీ పొత్తు వల్ల ఏపీకి అన్ని అనుమతులు వస్తున్నాయని వ్యాఖ్య

వివరాలు 2లో..



### ఆ విద్యుత్ శాఖ ఏడీఈ ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైనే



- రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏడీఈ సతీశ్ రెడ్డి
- హైదరాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో స్థిరాస్తులు గుర్తించిన ఏసీబీ
- 22 ఎకరాల వ్యవసాయ భూమి, ఖాళీ స్థలాలు, విల్లా, భవనాలు గుర్తించిన అధికారులు

వివరాలు 2లో..

### రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఇతర రాష్ట్రాలతో పోలుస్తూ తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగంపై భట్టివిక్రమార్క వ్యాఖ్యలు
- ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్థిరాస్థి రంగం ఆశించిన స్థాయిలోనే ఉందన్న ఉపముఖ్యమంత్రి
- పర్యావరణ పరిరక్షణ కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్న భట్టివిక్రమార్క
- ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వ్యాఖ్య

వివరాలు 2లో..



### తప్పు చేసిన వైసీపీ నేతలు తప్పించుకోలేరు



- వల్లభనేని వంశీ అరెస్ట్ పై మంత్రి నారా లోకేశ్ స్పందన
- ఇటీవల వల్లభనేని వంశీ అరెస్ట్
- దళితుడ్ని కిడ్నాప్ చేసినందుకు వంశీని అరెస్ట్ చేశారన్న లోకేశ్

వివరాలు 2లో..

# కేబినెట్ విస్తరణపై చర్చించలే

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కావడంతో కేబినెట్ విస్తరణ కోసమేనని ఊహాగానాలు వినిపించాయి. మంత్రి పదవులు ఆశిస్తోన్న ఆశావహులు సైతం అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. రాహుల్ గాంధీతో భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో చేసిన కుల గణన గురించి రాహుల్ గాంధీకి వివరించానని తెలిపారు. కేవలం కుల గణన, ఎస్సీ వర్గీకరణపై మాత్రమే రాహుల్ గాంధీతో చర్చించానని.. కేబినెట్ విస్తరణ, పీసీసీ కార్యకర్గ కూర్పుపై ఎలాంటి డిస్కషన్ జరగలేదని క్లారిటీ ఇచ్చారు. మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ క్యార్గవర్గంపై చర్చించేందుకే ఈ భేటీ అన్న ఊహాగానాలు రేవంత్ రెడ్డి కొట్టి పారేశారు. కేబినెట్ విస్తరణ అంశం హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుల అంశంపైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. కోర్టులు చేసే పనిని కేటీఆర్ చేయాలనుకుంటున్నారని.. ఉప ఎన్నికలు వస్తాయో రావో కేటీఆరే చెప్పేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి ఏ బీ ఫామ్ మీద గెలిచారు..? ఎవరి మంత్రి వర్గంలో పనిచేశారు..? తలసాని శ్రీనివాస్ 2014లో గెలిచింది ఏ బీ ఫామ్ మీద, మంత్రిగా పనిచేసింది ఎవరి ప్రభుత్వంలో..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

కుల గణన, ఎస్సీ వర్గీకరణలో కమిషన్లు ఇచ్చే నివేదికలు చట్టబద్ధం చేస్తామని చెప్పారు. వీటిలో ఎక్కడా రాజకీయ జోక్యం ఉండదన్నారు. రాజకీయ జోక్యం ఉండకూడదు అనే ఉద్దేశ్యంతోనే కమిషన్ ఏర్పాటు చేస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపుతామని పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల్లో కుల గుణన, ఎస్సీ వర్గీకరణ చట్టరూపంలో తీసుకొచ్చి ఆమోదం తెలిపి కేంద్రానికి పంపుతామని చెప్పారు.

**రాహుల్ గాంధీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. ఢిల్లీలోని 10 జన్‌పథ్‌లో పార్టీ అగ్రనేతను ముఖ్యమంత్రి కలిశారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై వారి మధ్య చర్చ జరిగింది. తెలంగాణలో నిర్వహించిన కుల గణన అంశం కూడా వారి మధ్య చర్చకు వచ్చింది. కుల గణన, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలు, తదనంతర పరిణామాలపై చర్చించారని సమాచారం.పీసీసీ కార్యవర్గ కూర్పుపై కూడా రాహుల్ గాంధీతో చర్చించారని సమాచారం. త్వరలో సూర్యాపేట, గద్వాలలో బహిరంగ సభలను నిర్వహిస్తున్నామని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

:ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్థి రంగం ఆశించిన స్థాయిలోనే ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. హైదరాబా ద్‌లోని నోవాటెల్‌లో ఐజీబీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలు పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించినట్లు చెప్పారు.మూసీ సుందరీకరణ పనులు చేపట్టామని ఆయన అన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈవీ పాలసీని తీసుకువచ్చామని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపులు ఇచ్చామని వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయని అన్నారు. ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా నిర్మించాలనేది తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావాన్ని చెప్పేందుకే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంవోయూ కుదుర్చుకున్నట్లు చెప్పారు.

# వైకాపా నేత వల్లభనేని వంశీ ఫోన్ ఎక్కడ..?

గన్నవరం తెదేపా కా ర్యాలయంలో పనిచేసిన సత్యవర్ధన్‌ను అపహరించి దాడి చేసిన కేసులో దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా హైదరాబాద్ రాయదుర్గంలోని వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఇంట్లో ఏపీ పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ కేసుకు సంబంధించి వంశీ ఫోన్‌పై పోలీసులు దృష్టి సారించారు. దీనిని స్వాధీనం చేసుకుంటే కేసుకు సంబంధించిన కీలకమైన ఆధారాలు లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

హైదరాబాద్‌లో అరెస్టు చేసే సమయంలో ఆయన సెల్‌ఫోన్ దొరకలేదు. వ్యక్తిగత సహాయకుడి ఫోన్‌ను గురువారం స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అనంతరం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు అరెస్టు చేసేందుకు వంశీ నివాసానికి పోలీసులు వెళ్లినప్పుడు.. దుస్తులు మార్చుకుని వస్తానని చెప్పి ఇంట్లోకి వెళ్లిన ఆయన దాదాపు గంట పాటు ఫోన్‌లో మాట్లాడినట్టు గుర్తించారు. గంట సేపు ఎవరితో మాట్లాడా రు? ఏం మాట్లాడారనే విషయాలపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. వంశీ నివాసమంతా రెండు గంటల పాటు పోలీసులు జల్లెడ పట్టినా ఫోన్ దొరకలేదు. వంశీని అరెస్టు చేసిన తర్వాత చివరిగా సెల్ ఫోన్ టవర్ లొకేషన్ రాయదుర్గంలోని ఆయన నివాసంలోనే చూపించింది. కానీ, ఇంట్లో మొబైల్ దొరక్క పోవడంతో పోలీసులు అక్కడి నుంచి వెనుదిరిగారు.వంశీని హైదరాబాద్ లో అరెస్ట్ చేసిన సమయంలో సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకోలేకపో యారు.. ఇందు కోసం కోర్టు అనుమతి కోరుతూ విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో ఇప్పటికే పిటిషన్ వేశారు. ఫోన్ తమ చేతికి వస్తే గుట్టు వీడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఫోన్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిస్తే మరిన్ని ఆధారాలు లభిస్తాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. పోలీసుల దృష్టి నుంచి తప్పించుకునేందుకు వంశీ రెగ్యులర్ కాల్స్ కాకుండా వాట్సప్‌లో మాట్లాడుతుంటారని తెలిసింది. ఈ నేపథ్యంలో ఫోన్‌కు సంబంధించి ఐపీడీఆర్ వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు. ఆయన ఎవరెవరితో టచ్‌లో ఉన్నారన్నది తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇతర నిందితుల గాలింపులో ఈ సెల్‌ఫోన్ కీలకం కానుంది. పరారీలో ఉన్న నిందితుల కోసం మరో బృందం గాలింపు చేపడుతోంది.సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో 12 మంది ఉన్నట్టు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. వంశీతో సహా మొత్తం ఐదుగురిని ఇప్పటికే అరెస్టు చేశారు. వంశీ ప్రధాన అనుచరుడు కోటేశ్వరరావు అలియాస్ కోట్లు ఈ కేసులో ఏ2గా ఉన్నాడు. కోట్లు ద్వారానే వంశీ.. సత్యవర్ధన్‌ను కలిసినట్టు సమాచారం. కోట్లుని అదుపులోకి తీసుకుంటే కేసులో పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉందని ఉందని పోలీసులు భావిస్తున్నారు.

# ఒక బీసీ ప్రధానిగా రాణిస్తుంటే అగ్రవర్ణాలు జీర్ణించుకోలేకపోతున్నాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఒక బీసీ ప్రధానమంత్రి గొప్పగా రాణిస్తుంటే అగ్రవర్ణాల్లోని కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. అత్యున్నత ప్రధాన మంత్రి పదవిని బీసీ చేపడితే ఓర్వలేకపోతున్నారన్నారు.ఈరోజు విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంఘాల ప్రతినిధులతో కృష్ణయ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ కుల గణన తప్పులతడకగా సాగిందని, ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకే నరేంద్ర మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ప్రధాన మంత్రిపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. బీసీ సమస్యలను పక్కదారి పట్టించేందుకు రేవంత్ రెడ్డి కొత్త ఎత్తుగడ వేశారన్నారు.మోదీ బీసీ కాదనడానికి ఆధారాలు లేకపోయినప్పటికీ ఆ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దేశంలోని బీసీలను అవమానించడమే అన్నారు. ఇందుకు ఆయన క్షమాపణలు చెప్పాలని ఆర్.కృష్ణయ్య అన్నారు. దేశంలో బీసీలకు రక్షణ కల్పించడానికి మోదీ చర్యలు చేపట్టారని ఆయన అన్నారు.

బీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పించారని, విస్తృత అధికారాలు ఇచ్చారని అన్నారు.బీసీలపై చిత్తశుద్ధి ఉంటే రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఇదివరకు సర్వేలో ప్రభుత్వం ఎన్నో ప్రశ్నలు అడిగిందని, అవన్నీ కాకుండా 3 ప్రశ్నలతో ఇంటింటికి సర్వే చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్

విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహించిన భారీ మ్యూజికల్ నైట్ కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం ప్రకటించారు. ఈవెంట్ లో ఆయన ప్రసంగించారు. "ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు టికెట్ కొనాలని నా సిబ్బందికి చెప్పాను. ఈ విషయం తెలిసి నారా భువనేశ్వరి గారు... టికెట్ ఎందుకండీ... మీరు కార్యక్రమానికి రండి చాలు అన్నారు. కానీ నాకు టికెట్ కొనకుండా రావడం గిల్టీగా అనిపిస్తోంది. అందుకే నా వంతుగా తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల విరాళం ప్రకటిస్తున్నాను. నా దగ్గరికి కూడా కొందరు బాధితులు వస్తుంటారు. అలాంటి వారికి సాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కార్యాలయానికి లేఖ రాస్తే ఆయన స్పందన అద్భుతంగా ఉంటుంది. ఎంత సేపూ పనేనా... సహాయంలోనూ వినోదం పొందవచ్చని ఈ మ్యూజికల్ నైట్ ద్వారా నిరూపించారు. ఈ కార్యక్రమానికి సంగీతం అందిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కు అభినందనలు. ఇక, నారా భువనేశ్వరి గారంటే నాకు అమితమైన గౌరవం. ఆమె ఎంత దృఢసంకల్పం ఉన్న వ్యక్తో నాకు తెలుసు. కష్టనష్టాల్లో ఆమె వెనుకంజ వేయకుండా నిలిచిన తీరు స్ఫూర్తిదాయకం. బాలకృష్ణ గారి గురించి చెప్పాలంటే... ఆయనను ఎప్పుడు కలిసినా సర్ అని పిలవాలనిపిస్తుంది. కానీ ఆయన మాత్రం బాలయ్య అని పిలువు అంటుంటారు.

బాలకృష్ణ గారి వ్యక్తిత్వం చాలా ప్రత్యేకం... ఆయన ఎవరినీ లెక్క చేసే మనిషి కాదు. తాను అనుకున్న దానిపై గట్టిగా నిలబడతారు. తన నటనతో తరతరాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. అటు సినిమాలు, ఇటు సేవలు... అందుకే ఆయనకు కేంద్రం పద్మభూషణ్ ప్రకటించింది" అని పవన్ కల్యాణ్ వివరించారు.

# తప్పు చేసిన వైసీపీ నేతలు తప్పించుకోలేరు

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ అంశంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. దళితుడిని కిడ్నాప్ చేసినందుకు వల్లభనేని వంశీ జైలుకెళ్లారని స్పష్టం చేశారు. వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తప్పు చేసిన వైసీపీ నేతలు శిక్షలు తప్పించుకోలేరని లోకేశ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ అరాచక పాలనను అందరూ చూశారని, ప్రజా సమస్యలపై పోరాడిన తమపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.

**లోకేశ్ ను కలిసిన వెటర్నరీ విద్యార్థులు**

కాగా, వెటర్నరీ విద్యార్థులు ఇవాళ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. వారి సమస్యలను లోకేశ్ సానుకూల ధోరణితో విన్నారు. ఎన్టీఆర్ వర్సిటీ వెటర్నరీ విద్యార్థులు స్టయిఫండ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు సమానంగా స్టయిఫండ్ ఇవ్వాలని కోరారు. వెటర్నరీ విద్యార్థుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని లోకేశ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# గిరిజన చట్టాలను కాపాడతాం

- మొదటి పేజీ తరువాయి

ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా శనివారం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్యపరిచిన సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, తెదేపా ఎస్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దారునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం ఆగమాగం: చికెన్ తినేందుకు భయపడుతున్న జనం

- మొదటి పేజీ తరువాయి

ఆదివారమైతే అది కాస్తా 20 లక్షల కిలోల వరకు వెళ్తుంది. ఇటీవల బర్డ్ ఫ్లూ వస్తుందనే ప్రచారం నేపథ్యంలో ప్రజలు క్రమంగా చికెన్ కు దూరమయ్యారు. కోడికూర తినేందుకు జంకుతున్నారు. నవతరం కూడా మటన్ కన్నా చికెనే ఎక్కువ తింటోంది. ఎంత పెద్ద ఫంక్షన్ చేసిన మటన్ తో పాటు చికెన్ మస్ట్ అనే వాతావరణం ఉంటుంది. అయితే బర్డ్ ఫ్లూ నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల నుంచి కోళ్లు రావడం లేదు. దీనికి తోడు ఇక్కడ ఆల్రెడీ ఉన్న కోళ్లు అమ్ముడు పోవడం లేదు. కొనుగోలు దారులు లేక పోవడంతో మొన్నటి వరకు కిలో రూ. 280 పలికిన కిలో చికెన్ ధర కాస్తా రూ. 100కు పడిపోయింది. అయినా కొనేవారు కరువయ్యారు. మటన్ ధర మండిపోతోంది. హైదరాబాద్ లో కిలో రూ. 840 నుంచి రూ. వెయ్యి వరకు పలుకుతోంది. దీంతో దిగువ మధ్యతరగతి ఇప్పటికే మటన్ కు దూరమైంది. దీంతో ఈ ఆదివారం పప్పుచారు భోజనమే గతి అంటున్నారు.

**చికెన్ బిర్యానీ సేల్స్ డౌన్**

వీకెండ్స్ లో చిల్ అయ్యేందుకు చాలా మంది రెస్టారెంట్లకు వెళ్తుంటారు. ఎక్కవ మంది చికెన్ బిర్యానీ తినేందుకు ఆసక్తి చూపుతారు. ఇప్పుడు ఆ ప్లేస్ లో వెజ్ బిర్యానీ వచ్చి చేరుతోంది. పన్నీర్ బిర్యానీ తినేందుకు ఆసక్తి చూపుతున్నారు.

# ముగ్గురు మంత్రులు ఉండి కూడా వేస్ట్... రాజీనామా చేయాలి

ఖమ్మంలోని బీఆర్ఎస్ కా ర్యాలయంలో జరిగిన సం త్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆమె మా ట్లాడుతూ... సేవాలాల్ జ యంతి వేడుకలు అధికారి కంగా జరుగుతుండటం కేసీఆర్ చలవేనని చెప్పారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ రాకముందు పేద ఇంటి ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఎంతో ఇబ్బంది పడేవారని... కేసీఆర్ వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లను సులభతరం చేశారని చెప్పారు. ఖమ్మంలో పేరుకే ముగ్గురు మంత్రులు ఉన్నారని... అభివృద్ధిలో మాత్రం వీరు చేసిందేమీ లేదని కవిత విమర్శించారు. అభివృద్ధి చేయలేని ఈ ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని అన్నారు. ప్రజల అంచనాలకు మించి కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని చెప్పారు. టీడీపీ, బీజేపీ పొత్తులో ఉండటం వల్ల ఏపీకి అన్ని అనుమతులు వస్తున్నాయని కవిత అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతి వస్తే తెలంగాణకు చాలా నష్టమని చెప్పారు. కేంద్రం అనుమతి లేకుండానే ఏపీలో ప్రాజెక్టులు కడుతున్నారని అన్నారు. కళ్ల ముందే నీళ్లు వెళ్లిపోతున్నా... సీఎం సొంత జిల్లాలో ఒక్క తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని విమర్శించారు. పోలవం ఏడు మండలాల కోసం తాము ఎంతో పోరాటం చేశామని చెప్పారు.

# దిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట.. 18 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అయితే మృతులపై రైల్వేశాఖ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఘటనపై మాత్రం అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది.తొక్కిసలాటలో మరణాలు చోటుచేసుకున్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ధ్రువీకరించారు. తొక్కిసలాట నేపథ్యంలో రద్దీని నివారించేందుకు నాలుగు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అనూహ్య రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగినట్లు వెల్లడించారు. 14వ నంబరు ప్లాట్‌ఫాంపై ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉండడంతో మహా కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడకు చేరుకున్నారు. స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు అదే సమయంలో 12, 13, 14 నంబరు ప్లాట్‌ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగిపోయి తొక్కిసలాటకు దారితీసినట్లు భావిస్తున్నారు.

# ఆ విద్యుత్ శాఖ ఏడీఈ ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైనే

గచ్చిబౌలిలో లంచం తీసుకుంటూ పట్టుబడిన విద్యుత్ శాఖ ఏడీఈ సతీశ్ రెడ్డి ఆస్తులు రూ.100 కోట్లకు పైగా ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఏడీఈ సతీశ్ రెడ్డి రూ.50 వేలు లంచం తీసుకుంటూ నిన్న ఏసీబీకి చిక్కాడు. దీంతో నిన్నటి నుండి ఆయన నివాసంలో, ఆయనకు సంబంధించిన ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయనకు రూ.100 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు.హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో ఆయనకు స్థిరాస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. 22 ఎకరాల వ్యవసాయ భూమి, ఖాళీ స్థలాలు, ఒక విల్లా, భవనాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ స్థిరాస్తుల మార్కెట్ విలువనే రూ.100 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అతని నివాసం నుండి బంగారం, నగదు, స్థిరాస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

# త్వరలో రేవంత్ రెడ్డి సీఎం పోస్టు పోవడం ఖాయం...

తెలంగాణ కాంగ్రెస్ లో ముసలం ముదురుతోందని, త్వరలో రేవంత్ రెడ్డిని ఆ పార్టీ నుంచి బహిష్కరించబోతున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

రేవంత్ రెడ్డిపై 25 మంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారన్నారు. మొన్నటి వరకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న దీపాదాస్ మున్షీని ఆయన మేనేజ్ చేస్తున్నారనే... అధిష్ఠానం ఇన్‌ఛార్జ్‌ని మార్చిందని ఆరోపించారు. త్వరలో తనను కూడా సీఎం పోస్టు నుంచి పీకేస్తారనే భయంతోనే రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీ కాళు పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏఐసీసీ పెద్దల మెప్పు కోసమే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై, ప్రధాని నరేంద్ర మోదీపై వరుసగా పదునైన విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

# సీఆర్పి యులకు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శ్రాద్ధాంజలి



**ఫిబ్రవరి 15 (సీ కే న్యూస్) చేగుంట :**ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి చేగుంట మండలం, శ్రీ రేణుకఎల్లమ్మ దేవాలయం సమీపం దగ్గర రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందిన మక్కరాజ్ పేట కాంప్లెక్స్ (సీ ఆర్ పి)లైన దేవసోత్ రమేష్ మరియు చందాయి పేట గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనివాస్ కి మండల వనరుల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల ఆధవర్యంలో శ్రద్ధాంజలి ఘటించి,వారి కుటుంబాలకు పెద్ద దిక్కును కోల్పోయిన నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ జిల్లా ప్రధానకార్యదర్శి చల్లా లక్ష్మణ్ పియర్టియు మండల అధ్యక్షుడు గజగట్ల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు చల్లా రామకృష్ణ,పరమేశ్వర్ రెడ్డి, సిద్దిరాములు,విజయ లక్ష్మి,యాదగిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబాలకు అండగా దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్.....!

- పేద కుటుంబాలకు ఆర్థిక అందించిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ సభ్యులు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 15,**నిరుపేద కుటుంబాలకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ అండగా నిలుస్తుంది. ఆర్థికంగా వెనకబడ్డ పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు మందులు తోపాటు వస్త్రాలను అందించిన కమిటీ సభ్యులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. అనేక రకాల సేవా కార్యక్రమాలతో ముందుంటున్న దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు శనివారం పట్టణంలోని ఏఎంసి కాలనీలో 6 నిరుపేద కుటుంబాల కు ఆర్థిక సహకారాన్ని అందించారు ఈ సందర్భంగా దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ పౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ మా సంస్థ జాతీయ అధ్యక్షులు అయిన బివి రాజు ఉపాధ్యక్షురాలు అయినా కళ్యాణిల ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు యువతల కు జరిగే అన్యాయాల పై నిరంతరం పోరాటాలు నిర్వహించడమే కాకుండా సంక్రాంతి దసరా ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక క్రీడా పోటీలను నిర్వహిస్తూ విజేతలకు బహుమతులు అందిస్తున్నామని గుర్తు చేశారు. అంతేకాకుండా ఆర్థికంగా వెనుకబడ్డ పేద కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించాలని లక్ష్యంతో పట్టణంలో ఏఎంసి కాలనీలో ఆరు కుటుంబాలకు నిత్యవసర వస్తువుల తో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మందులను సైతం అందించామని తెలిపారు. భవిష్యత్తులో తోటి సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు దిశా ముందుంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ పౌండేషన్ జిల్లా కమిటీ సభ్యులు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు

# సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలి.

ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 15,** టేకులపల్లి మండల కేంద్రంలోని సేవా ఘడ్ యందు ఉన్న శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అలయం యందు. శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం సేవాలాల్ మహారాజ్ ఆలయం నుండి బోడు %ళ% రోడ్డు వరకు సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుక మహా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మహభోగ్ బండారో కార్యక్రమం జరిగింది. సద్భావన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇల్లందు నియోజకవర్గ ఎంఎల్ఏ కోరం కనకయ్య మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు బంజరుల ఆరాధ్య దైవం అతను అహింస, ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారని, మానవాళికి సన్మార్గాన్ని నేర్పిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ ఆయన మార్గం ఆచరణీయం అహింస మార్గాన్ని బోధించి బ్రిటిష్ వాళ్లపై తిరుగుబావుట ఎగరవేసిన వారు. జాతి ప్రయోజనాల కోసం అహర్నిశలు పనిచేసిన సేవాలాల్ అందరికీ ఆదర్శం అని అన్నారు. శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం యొక్క డెవలప్ మేట్ గుడి చుట్టూ ప్రహరీ గోడను త్వరలోనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త భూక్య గన్ననాయక్, కోరం లక్ష్మి, ఉమా, దాల్ సింగ్ నాయక్, పుణ్యా నాయక్, ప్రేమ్ చందనాయక్, ధరావత్ సురేష్ నాయక్, రవి రాథోడ్, నాగరాజు నాయక్, కృష్ణా నాయక్, దేవ్ సింగ్ నాయక్, సక్రు నాయక్, మంగీలాల్ నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల అమానవీయ పెనాల్టీ రద్దు చేయాలి.

- గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 15,**సింగరేణి కాంటాక్ట్ కార్మికులు అనారోగ్యంతో విధులకు గైర్హాజరయితే సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టర్ల ద్వారా విధిస్తున్న అ మానవీయ పెనాల్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం మణుగూరు ఏరియా కొండాపురం సి ఎస్ పి లో జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులు అనారోగ్యానికి గురయ్యో లేదా మరొక అత్యవసర పని మీదనో విధులకు రాలేక పోతే తమ జీతాన్ని కోల్పోవడంతో పాటు సింగరేణి యాజమాన్యాని కి తిరిగి పెనాల్టీ కాంట్రాక్టర్ ద్వారా ఎదురు డబ్బులు చెల్లించడం దీన్ని కఠినంగా అమలు చేయటం అమానవీయమని ఆయన అభ్యంతర వ్యక్తం చేశారు, అర్హులైన సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. అనంతరం ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఏడో గ్యారెంటీ అయిన ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నిర్వహించ తలపెట్టిన ఈనెల ఇరవయ్యో తేదీ “చలో హైదరాబాద్” కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ప్రచార కరపత్రాలను కాంట్రాక్ట్ వర్కర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగిలాల్, పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి దుర్గం ప్రణయ్, ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్)జిల్లా కమిటీ సభ్యులు సాధన పల్లి రవి, సింగరేణి ఓ బి వర్కర్స్ యూనియన్ నాయకులు పెనుగొండ నాగార్జున, కాంట్రాక్ట్ వర్కర్స్ వెంకటేశ్వర్లు, భద్రం, నగేష్, సంజీవరావు, లక్ష్మీనారాయణ, పిచ్చయ్య, లింగయ్య, కృష్ణ, అరుణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడల్లో జిల్లాకు పేరు తెచ్చిన మాలోతు సింధును ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 15,** 38వ జాతీయ క్రీడా పోటీలలో భాగంగా ఫిబ్రవరి 9న ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగిన 4ఖ100 రిలే అథ్లెటిక్ విభాగంలో జిల్లాకు చెందిన మాలోతు సింధు కాంస్య పతకం సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వెలికితీయాలని అన్నారు. జాతీయస్థాయిలో జిల్లా క్రీడలకు గుర్తింపు తెచ్చిన ఇందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి 25,000/- చెక్కును అందజేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడానికి ప్రోత్సహించిన మాలోత్ సింధు కోచ్ నరేష్ మరియు తండ్రి మాలోతు లక్ష్మణ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి ఎం పరంధామ రెడ్డి,



అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్, డిస్టిక్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ యుగంధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, న్యూ స్టార్ క్లబ్ ప్రెసిడెంట్ సీనియర్ ప్లేయర్ ఎండి బాబ్జి మరియు కార్యాలయ సిబ్బంది తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కళ్ళ జోళ్ళ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 15,**భద్రాచలం కునవరం రోడ్ మారుతి నర్సింగ్ కాలేజీ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ఐ వాసవి అసోసియేషన్, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారి సహకారంతో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి వారికి ఉచితంగా కళ్ళ జోళ్ళు పంపిణీ చేసినందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు అనుబంధ సంఘాలను వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాకల దుర్గ ప్రసాద్, లయన్ డా ఎస్ఎల్ కాంతారావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 15,** సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శనివారం బంజారా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇల్లందు క్రాస్ రోడ్ లో గల కార్తీక వనంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కలెక్టర్ ను బంజారా సాంప్రదాయం ప్రకారం బంజారా ఉద్యోగులు సంప్రదాయం పద్ధతిలో తలపాగా చుట్టి ఎద్దుల బండి పై వేదిక వద్దకు ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం కలెక్టర్ సంపత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో , వింతి కార్యక్రమాలను నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. సంత్ సేవాలాల్ తన బోధనల ద్వారా బంజారా జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. హింస, మత్తు, ధూమపానాలకు దూరంగా ఉండాలని హితువు పలికి యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారని, బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి అని, దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి తో కృషి చేశారని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో మనమందరం పయనించి ఆయన ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో లో జిల్లా,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఎస్ రవిబాబు, జి జి హెచ్ ఆర్ ఎం ఓ రమేష్ , బంజారా వైద్యులు , వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు .

# రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ, ప్రజలు సహకరించాలి.

ఈడీఎం సైదేశ్వర రావు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 15,** కొత్త రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకరించాలని ఈడీఎం సైదేశ్వర రావు అన్నారు. ఈఎస్డి కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు కొత్తగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డ్ సేవ మరియు మీ సేవ కేంద్రాల పనితీరును పరిశీలించడానికి శనివారం ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, టీజీటీఎస్ డి ఎం రఘు పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మీసేవ ఆపరేటర్లందరూ వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రజల వద్ద నుండి అదనపు రుసుములు వసూలు చేయకూడదని, మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల మర్యాద పూర్వకంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ కేంద్రాలలో ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి ఫోన్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వారు మీ సేవ కేంద్రాల్లో ప్రజలతో కొత్త రేషన్ కార్డులు మరియు రేషన్ కార్డుల్లో సవరణలు నిరంతర ప్రక్రియ అని అందరూ సహకరించాలని కోరారు.

# 36,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి సమక్షంలో.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కాంచనపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో, గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి కాంగ్రెస్ కమిటీ సభ్యుల సమక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు.36,500 కొమురెల్లి బాలకృష్ణారెడ్డికి మరియు 16 వేల రూపాయలు సాధు రామ్ రెడ్డికి అందజేసినారు. ఈ కార్యక్రమంలో డేగల అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ జక్క రాజేందర్ రెడ్డి, ఎడమ నర్సిరెడ్డి,వంగాల కుమార్, కొలిచేలిపి అంజయ్య,సాదు మల్లారెడ్డి, ఈరపాక నరసింహ, జక్కవరమ్మ,రావి




# తొలి మ్యాచ్ లో విజయం సాధించిన పొల్లంపల్లి జట్టు

**ఫిబ్రవరి 15 ( సీ కే న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా చేగుంట మండల్ చిట్టోజిపల్లి గ్రామంలో క్రికెట్ మ్యాచ్ టోర్నమెంట్ కు, తొలి మ్యాచ్ పోలంపల్లి తో అనంతసాగర్ తలపడగా అందులో పొలంపల్లి జట్టు మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొనరు 8 ఓవర్లలో పొలంపల్లి జట్టు 87 పరుగులు చెయ్యగా అనంతరం అనంతసాగర్ జట్టు 8 ఓవర్లలో 72 పరుగులు చేశారు పొలంపల్లి జట్టు 15 పరుగుల తేడా తో విజయం సాధించి టోర్నీలో మరో మ్యాచ్ కు అర్హత సాధించడం జరిగింది, ఈ మ్యాచ్ లో మ్యానద్భ మ్యచ్ ఆర్ ప్రశాంత్ గౌడ్ కి, దక్కడం జరిగింది, ఈ మ్యాచ్ లో, ఆర్ ప్రశాంత్, బాలరాజు, ప్రశాంత్, నవీన్,రాజు, అజయ్,ఆదిత్య, పెంటాయ్య, తదితరులు పాల్గొన్నారు



# ఉచిత నేత్ర చికిత్స శిబిరంలో పాల్గొన్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఫిబ్రవరి 15,** ప్రపంచం లో అన్ని జీవరాశుల కంటే ఉత్తమమైనది మానవ జన్మని, అందులో ముఖ్యమైనది సర్వేంద్రి యానం నయనం ప్రధాన మైనవని, ప్రపంచాన్ని చూసేది అంచనా వేసేది కళ్ళతోనే కాబట్టి నిరుపేదలైన గిరిజనులకు ప్రపంచాన్ని చూసేటట్లు సేవలందిస్తున్న లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్, మారుతి నర్సింగ్ కళాశాల సభ్యులకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

శనివారం భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాల ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నిరుపేదలైన గిరిజనులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయించి దానికి తగ్గట్లు సౌకర్యాలు కల్పించడం చాలా సంతోషకరమని, మానవసేవే మాధవసేవ అన్న సూక్తిని మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు మరియు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు వారికి లైన్స్ క్లబ్ సభ్యులు సహకారం అందించడంతో మారుమూల ప్రాంత 150 గిరిజన గ్రామాలలో తిరిగి కంటి సమస్యతో బాధ పడుతున్న వారిని గుర్తించి వారికి కంటి పరీక్షలు చేసి చూపు తెప్పించి ప్రపంచాన్ని చూసే విధంగ కృషి చేస్తున్న సభ్యులను గిరిజనులు జీవితాంతం తలుచుకుంటారని అన్నారు. మారుతి నర్సింగ్ కాలేజీలో చదువుతున్న విద్యార్థినిలు చదువుతోపాటు



ఇటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని గిరిజనులకు సేవలందించాలని అన్నారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గం సభ్యుడు ఇవి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ ఆరో తారీకు నుండి ఫిబ్రవరి 15వ తారీకు వరకు అనగా 102 రోజులలో 26 క్యాంపులు ఏర్పాటు చేసి 1075 మంది నిరుపేద గిరిజనులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి రెడ్ క్రాస్ సొసైటీ వారి సొంత ఖర్చులతో హైదరాబాద్ కంటి ఆపరేషన్లు చేయించి తిరిగి వారి గమ్యస్థానాలకు జరిగిందని అన్నారు.

అనంతరం డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ కార్యక్రమానికి ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమం విజయవంతం అవ్వడానికి అహర్నిశలు సేవలందించిన లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీలు, విద్యార్థినిలకు మరియు వాలంటీర్లకు అభినందిస్తూ ఎటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని గిరిజనులకు మరిన్ని సేవలు అందించాలని అన్నారు.

అనంతరం ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అవ్వడానికి కృషిచేసిన డైరెక్టర్లకు, మారుతి నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీలకు, ఇబ్బందికి, విద్యార్థినిలకు ప్రోత్సాహకాలు అందించారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏ డి ఎం హెచ్ ఓ చైతన్య, రెడ్ క్రాస్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు సూర్యనారాయణ, సిద్ధులు, సంజీవరావు, శ్రీనివాసరెడ్డి, కామేశ్వరరావు, వెంకట పుల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తల్లి చెంతకు బిడ్డ



**పలమనేరు నియోజకవర్గం ఫిబ్రవరి 15 సీకే న్యూస్:** తల్లి చెంతకు బిడ్డను అప్పగింత బైరెడ్డిపల్లి మండలం రామనపల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మ కుమారుడు జగన్నాథ్ గౌడ్ గత నాలుగు సంవత్సరాల క్రితం మానసికంగా మతిస్థిమితం లేక తప్పిపోయాడు. హైదరాబాద్ లోని సంతోష్ నగర్ మాతృదేవోభవ అనాధ శరణాలయం జగన్నాథును చేరదీశారు. గత పది రోజుల క్రితం మాతృదేవోభవ అనాధ శరణాలయం జగన్నాథ్ గౌడ్ యొక్క కుటుంబ వివరాలు తెలపడంతో ఒక వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. దీనికి స్పందించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ సిబ్బంది రామనపల్లి గ్రామానికి వెళ్లి విచారించి జగన్నాథ్ ను తల్లి చెంతకు చేర్చే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ చైర్మన్ మాదేశ్ మాట్లాడుతూ... జగన్నాథ్ యొక్క ఆరోగ్య పరిస్థితి బాగోలేదని ఆరోగ్యం మెరుగు పడడానికి బెంగళూరులోని నిమ్హాన్స్ హాస్పిటల్లో నాణ్యమైన వైద్య సేవలు సంస్థ తరఫున అందిస్తామని ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా జగన్నాథ్ కుటుంబాన్ని ఆదుకోవాలని కలెక్టర్కు అతి త్వరలోనే వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.

# వేదశ్రీ ఐరన్ ట్రేడర్స్ భూమి పూజ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 15.** అరూరు గ్రామం వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా తొర్రూర్ ఎక్స్ రోడ్ లో,వేదశ్రీ ఐరన్ ట్రేడర్స్ భూమి పూజ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎంపీపీ చిట్టి డి జనార్ధన్ రెడ్డి, బిజెపిపార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సిఎన్ రెడ్డి, జిల్లా కిసాన్ సేల్ జిల్లాకాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి,తుమ్మల శ్రీనివాస్, వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఓవిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, అరూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నరసింహ, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొడతాల నాగరాజు,మత్స్యగిరిగుట్ట ధర్మకర్త బండి రవికుమార్,యాదవ సంఘం అధ్యక్షుడు కసిరబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు,

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

జిల్లాలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు, కాలనీలు,కమ్యూనిటీ లలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్)ఫిబ్రవరి 15,** సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.జిల్లా పరిధిలోని పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, కాలనీలు మరియు ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగు పడతాయని తెలిపారు.దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలోని ప్రధాన రహదారులు, ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాల ను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు పరిశ్రమల యాజమాన్యాలు, వ్యాపారస్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు మరియు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. నేరాలను ఛేదించడంతో పాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు. కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనులు మరింత అభివృద్ధి సాధించాలి.

- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.
- జగన్నాథపురం లో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 15,** పాల్వంచలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనులు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం జగన్నాథపురం లో బహుజనుల పూజారుల, శివసత్తుల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగా సీతారాములు హాజరై భవాని మాత మరియు సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ఆయన చూపించిన మార్గం ఆదర్శనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడలు నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమములో ఆర్టిఏ బోర్డు సభ్యులు జోషి, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ నాగాజయరాం, బానోత్ కుమార్, బానోత్ బాలాజీ, బోడా వాలు, బోడా శివ, మాళోత్ శ్రీకాంత్, మాళోత్ వెంకటేష్, దారావత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు...

# సీఆర్పి ఉద్యోగులకు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శ్రాద్ధాంజలి



**ఫిబ్రవరి 15 (సీ కే న్యూస్) చేగుంట :** ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యలో శ్రద్ధాంజలి చేగుంట మండలం, శ్రీ రేణుకఎల్లమ్మ దేవాలయం సమీపం దగ్గర రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందిన మక్కరాజ్ పేట కాంప్లెక్స్ (సీ ఆర్ పి)లైన దేవసోత్ రమేష్ మరియు చందాయి పేట గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనివాస్ కి మండల వనరుల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల ఆధవర్యంలో శ్రద్ధాంజలి ఘటించి,వారి కుటుంబాలకు పెద్ద దిక్కును కోల్పోయిన నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ జిల్లా ప్రధానకార్యదర్శి చల్లా లక్ష్మణ్ పియర్టియు మండల అధ్యక్షుడు గజగట్ల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు చల్లా రామకృష్ణ,పరమేశ్వర్ రెడ్డి, సిద్ధిరాములు,విజయ లక్ష్మి,యాదగిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# కుల గణన సర్వే ఫిబ్రవరి16 నుండి 28 వరకుపొడగింపు.

- టోల్ ఫ్రీ నంబర్: 040-21111111
- ఉదయం 9:00 నుంచి సాయంత్రం 5:00 వరకు) కాల్ చేయవచ్చు
- చుంచుపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సిహెచ్ సుభాషిణి
- చుంచుపల్లి మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 15,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ కుల గణన ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే లో పాల్గొనని వారికోసం మరోసారి నమోదు అవకాశం కల్పించబడింది. ఈ సర్వే పాల్గొనని వారికోసం ఈ నెల 16 నుండి 28 వరకు తిరిగి అవకాశం ఇవ్వబడింది.నమోదు విధానం: టోల్ ఫ్రీ నంబర్: 040-21111111 (ఉదయం 9:00 నుంచి సాయంత్రం 5:00 వరకు) కాల్ చేయండి.మండల పరిషత్




కార్యాలయం చుంచుపల్లి ప్రజా పాలన సేవా కేంద్రం వద్ద నమోదు చేసుకోవచ్చు.ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకొని పూర్తి చేసి సమర్పించవచ్చు అని చుంచుపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సిహెచ్ సుభాషిణి మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ ప్రకటనలో తెలియజేసినారు.

# ఎమ్మెల్సీగా శ్రీ పులి సర్వోత్తమ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి .

బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 15.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, బిజెపి పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆయన మాట్లాడుతూ, ప్రతి నెల నిరుద్యోగ భృతి కింద రూ.4వేలు ఇస్తామని నిరుద్యోగుల ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని,బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి అన్నారు, పట్టభద్రులను,ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు.

చతిస్గడ్ రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అస్తిత్వం లేకుండా చేసిన భారతీయ జనతా పార్టీ అని చతిస్గఢ్ లో 10 మేయర్ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా, పది స్థానాలు గెలుచుకున్న భారతీయ జనతా పార్టీ అని అన్నారు,

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యమిద్దాం

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత ఆవునూరి మధు**

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 15,** సిపిఐ ఎంఎల్( న్యూడెమోక్రసీ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తారీఖున కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ ముద్రించిన వాల్ పోస్టర్లను శనివారం టేకులపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు..ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అమలు కానీ అనేక హామీలను ప్రజలకు ఇచ్చి అందులో 6 గ్యారెంటీలను గ్యారెంటీగా అమలు చేస్తామని ఆరు గ్యారెంటీ ల పేరుతో ఎన్నికల ప్రణాళికను ప్రజల ముందు ఉంచి ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన తర్వాత ఆరు హామీలను అటకెక్కించిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలకై ఈనెల 20వ తారీఖున హైదరాబాదులో జరుగు ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం ఏడవ గ్యారెంటీగా ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడవ గ్యారెంటీని ఏటిలో కలిపారని ఏ ఒక్క హామీపై స్పష్టత లేదని అధికారమే పరమావధిగా హామీలను గుప్పించి నేడు కాలయాపన చేస్తూ గడువులు పెడుతూ ప్రభుత్వం అసమర్థతను చాటుకుంటుందని అన్నారు. హామీల అమలకై ప్రజలు .కార్మిక వర్గం హైదరాబాదులో కదం తొక్కాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జా. భూక్య నర్సింగ్ . గుగులోత్ రామచందర్. ఎట్టి నరసింహారావు కోడెం రవి. బోడ మంచా. మంగీలాల్ .బాలు. పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ మండల కార్యదర్శి. తోటకూరి సతీష్. తదితరులు పాల్గొన్నారు



# గురుకులంలో ఘనంగా సంతు శ్రీ సేవాలాల్ జయంతి వేడుక.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 15,** భద్రాచలం గిరిజన గురుకులంలో శనివారం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ముందుగా సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి. పుణ్యవతి మాట్లాడుతూ... శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ బంజారాల కు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుడు వనం శివకుమార్ కుమార్ ముదిరాజ్



**యాచారం ఫిబ్రవరి 15 సి కే న్యూస్** రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో యువత ముందుకు వచ్చి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలని విద్యార్థి నాయకుడు వనం శివకుమార్ ముదిరాజ్ యువత రాజకీయాల్లోకి రావాలని, యువత అంతా కూడా స్థానికంగా ఎదగాలి అప్పుడే సరైన గుర్తింపు ఉంటుంది యువత అంతా కూడా ఈ దేశానికి చాలా అవసరం యువత ఆలోచనలు విధి విధానాలు ఒక దేశానికి అవసరం కనుక గ్రామపంచాయతీ నుంచి విధివిధానాలను మారుస్తూ దేశ భవిష్యత్తుకు బాటలు వేస్తారని వివేకానంద స్ఫూర్తితో భగత్ సింగ్ పూర్తి తో యువత అంతా కూడా ముందుకు వచ్చి దేశ అభివృద్ధిలో భాగస్వాములై దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు కాబట్టి అందరూ యువత కూడా పోటీ చేయాలన్నారు. యువత యొక్క ఆలోచన విధానాలను అమలుపరుస్తూ స్థానిక ఎన్నికల్లో అందరూ పోటీ చేసి యువత సత్తా బాటాలన్నారు

## వెలుగొండ జలాల సాధన కోసం రాయబారాలు జయప్రదం చేయండి



**హనుమంతునిపాడు ఫిబ్రవరి15 సి కే న్యూస్** పశ్చిమ ప్రకాశం ఆశాజ్యోతి పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం ఈనెల 20న మండల కార్యాలయాల వద్ద రాయబార కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని రైతులు రైతు కూలీలు ప్రజలు ఈ కార్యక్రమంలో విరివిరిగా పాల్గొని జయప్రదం చేయాలని బడుగు వెంకటేశ్వర్లు అన్నారు.హనుమంతునిపాడు మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో వెలుగొండ జలాల సాధన ప్రచార కరపత్రాన్ని ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నట్లుగా 2027 కు పూర్తిస్థాయిలో ప్రాజెక్టుకు నీళ్లు వదలాలంటే ఈ బడ్జెట్లో 2000 కోట్లు వచ్చే సంవత్సరం బడ్జెట్లో 2000 కోట్లు కేటాయిస్తే ప్రభుత్వం చెప్పినటువంటి పద్ధతిలో వెలుగొండ పూర్తవుతుందని తెలిపారు 2025 వరదలు నాటికి మొదట ద్వారా ప్రాజెక్టులోకి నీళ్లు వదులుకోవచ్చని నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వకుండా నీళ్లు ఎలా వదులుతారని నిర్వాసితులను నీళ్లలో ముంచుతారా జల సమాధి చేస్తారని ప్రశ్నించారు నిర్వాసితులు తమ ఇల్లు పొలాలు తమ సర్వస్వం ప్రాజెక్టు కోసం త్యాగం చేశారని గుర్తు చేశారు అలాంటి వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఆర్ ప్యాకేజీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.వెలుగొండ ప్రాజెక్టు నిర్వహణ వ్యయం ప్రతి సంవత్సరం పెరుగుతుందని అలాంటప్పుడు యువతీ యువకుల వరకు కట్ ఆఫ్ తేదీని కూడా పెంచుతూ బాధితులకు న్యాయం చేసేలా ప్రభుత్వం నిర్ణయం ఉండాలన్నారు యువతి యువకులకు కట్ ఆఫ్ తేదీని పెంచాలని డిమాండ్ చేశారు హనుమంతునిపాడు మండలంలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరంకు నీళ్లు అందుతాయి అని రైతులు ఈ ప్రాజెక్టు సాధన కోసం ఉద్యమాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కత్తి ఏబు,గ్రామీణ వైద్య సంఘం నాయకులు ఆంధ్ర వినయ్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాములు స్థానిక రైతులు కూలీలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న...మాజీ మంత్రి ప్రతిపాటి.



**చిలకలూరిపేట ఇంచార్జ్ ఫిబ్రవరి 15 పల్నాడు జిల్లా సి కే న్యూస్** చిలకలూరిపేట ఫిబ్రవరి పట్టణంలోని, పాటిమీద, వెంకటాచారి నగర్ నందు వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన 10వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని, ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జనాభా ప్రకారమే బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి






- విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లకు మూడు వేర్వేరు బిల్లులను పెట్టాలి
- కుల సర్వే పూర్తి స్థాయి నివేదికను అసెంబ్లీలో పెట్టాలి
- డెడికేటెట్ కమిషన్ నివేదికను బహిర్గతం చేయలి
- ఖమ్మంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- అక్రమ కేసులకు తలొగ్గేదే లేదు.. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం
- కేసీఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికీ సాధ్యం కాదు
- బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్ ను ఖమ్మం జైలులో పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

శనివారం నాడు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే... ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారు అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లింల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు.

గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తెల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు.

**అక్రమ కేసులకు తలొగ్గేదే లేదు.. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం**

ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు.

ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపించిన బీఆర్ఎస్ కార్యకర్త లక్కినేని సురేందర్ ను ఖమ్మం జైలులో శనివారం నాడు ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు.

ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కెసిఆర్ ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్ని, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు, విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు.

14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటామ, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.

## నేడే “ఫైర్” ప్రార్థవిక %డ% పండు ఎంటర్టైన్మెంట్స్ వారు సమర్పించు సప్తకళల సమ్మేళనం




**సికె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం ఫిబ్రవరి 15, 2025:-“ఫైర్” ప్రార్థవిక %డ% పండు ఎంటర్టైన్మెంట్స్ వారు సమర్పించు సప్తకళల సమ్మేళనం -

తేది %డ% సమయం: 16-02-2025 ఆదివారం సాయంత్రం 6 గంటలకు

భక్తరామదాసు కళాక్షేత్రం, ఖమ్మం ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు కళాసారధి ' డా॥ నాగబత్తిని రవి అధ్యక్షులు, ఖమ్మం కళాపరిషత్

ముఖ్య అతిథి:-

కురువెళ్ళ ప్రవీణ్ కుమార్ చైర్మన్, మిత్ర గ్రూప్ :

విశిష్ఠ అతిథులు

డా? వేల్పుల విజేత ప్రధాన కార్యదర్శి, ఖమ్మం కళాపరిషత్

ఐ.వి రమణ రావు తస్మా రాష్ట్ర జనరల్ సెక్రటరీ

గుర్రం కాంతారావు , తస్మా ఖమ్మం జిల్లా అధ్యక్షులు

చల్లా శేషగిరి రావు, అధ్యక్షులు, ఖమ్మం జిల్లా ప్రైవేట్ జూ. కళాశాలలు

యం.డి. జాఫర్ మతీన్ గారు, తను ఖమ్మం డివిజన్ అధ్యక్షులు

ఆళ్ళ మల్లిఖార్జునరావు , ప్రముఖ వ్యాపారవేత్త

ఇస్లావత్ సమ్మయ్య , %నూ% ఏరియా మేనేజర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా

గౌరవ అతిథులు

మొగిలి శ్రీనివాస రెడ్డి , చైర్మన్, ఎం.ఎస్.ఆర్ కన్స్ట్రక్షన్స్ కాళ్ళ పాపారావు , తెలంగాణ ఏజెన్సిస్ ఖమ్మం,

యశపాల్ , ప్రజా కవి (తెలంగాణ ఉత్తమ గేయ బుత అవార్డు గ్రహీత)

డా? జి.శ్యాం కుమార్ , ఊపిరితిత్తులు, శ్వాసకోస %డ% షుగర్ వ్యాధి నిపుణులు

ఎ.ఎస్. కుమార్ ప్రధాన కార్యదర్శి నెలా నెలా వెన్నెల

ఆత్మీయ అతిథులు: జల్లా లక్ష్మీ నారాయణ %వీ.జశీఎ, నూదీ %జాబిశెట్టి పాపారావు, అడ్వకేట్

బొల్లు సైదులు

వెంకట సాయి దుర్గ ఎస్టేట్స్

టి. వెంకటేశం రిటైర్డ్ ఏడీ, మైన్స్ డిపార్ట్మెంట్

వ్యాఖ్యాత:

కళావాచస్పతి జి. రవీంద్ర ,సప్తకళల సమ్మేళనం... ప్రదర్శనలు

పాలారాజు చే

5 ఫేస్స్ డాన్స్ - చెన్నై

జానపద గేయాలు రేలారే రేలా సూపర్ సింగర్ మాటీవి ఫేమ్ శివనాగులు చే, కాల్వకట్ల జాన్ గారిచే

మణిక్ చంద్ చే

ప్లేటు, గ్లాస్ల పైన


రాజస్థానీ డాన్స్

ప్రదర్శనలు ఫైర్ రవి, బేబి ఫైర్ పండు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ కిషన్ జగ్లర్ గారిచే

కిషన్ జగ్లింగ్ ప్రదర్శన - బొంబాయి బేబీ ఫైర్ ప్రార్థవిక గారిచే భరత నాట్యం, స్కేటింగ్ డాన్స్ - ఖమ్మం అమేజింగ్ డాన్స్ ఫర్ చిల్డ్రన్ ?

డబుల్ ఫేస్ డాన్స్ - చెన్నై వారు తదితరులు పాల్గొంటారని ఈ సమావేశ సందర్భంగా డాక్టర్ నాగబత్తిని రవి, వేల్పుల విజేత మాట్లాడినారు. అదేవిధంగా కళాకారులు కళాభిమానులు ఖమ్మం ప్రజానికం పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా తెలియజేసినారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 15:**గిరిజనుల అభివృద్ధికి,వారి హక్కుల సాధన కోసం,తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు,గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు కేశంపేట మండల పరిధిలో వేముల నర్వ గ్రామపంచాయతీ పరిధి లో శనివారం నాడు బలిజర్లాక్ష్మి తాండ లో..గ్రామపెద్దల అధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, కిష్టా నాయక్ నాయక్,వీరేందర్ నాయక్, మాట్లాడుతూ..కుల,మతాలను ప్రోత్సహించడం వల్లే అనేక ఇబ్బందులు వస్తాయని గ్రహించి సమాజంలో మనమంతా ఒక్కటే అన్న భావజాలాన్ని వెలుగెత్తి చెప్పిన గొప్ప యోగి సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని,అందరికీ ఆరాధ్యుడేనని అని అన్నారు.ఈ సందర్భంగా సేవాలాల్ జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినం గా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ సేవాలాల్ జయంతి ని ఇక్కడ నిర్వహించడం లో సహకారం అందించిన ప్రతిఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో,రాజు నాయక్,వినోద్ నాయక్,సుభాష్ నాయక్,విజయ నాయక్, మహేందర్ నాయక్, దేవేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు...

# భద్రాచలంలో అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజు 286వ జయంతి వేడుకలు...

## శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్  జయంతి వేడుకలలో పాల్గొన్న భద్రాచలం ఆర్ డి ఓ దామోదర్ రావు.

## మహాత్మా గాంధీ కంటే ముందే సత్యం అహింస కోసం పాటుపడిన వ్యక్తి సేవలాల్ మహారాజ్ - ఆర్ డి ఓ, ఏవో  గన్య నాయక్,







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 15,**

ఎందరో మహానీయులు పుట్టిన గడ్డ మన భారతదేశం అని దాంట్లో కారణ జనుముడు, బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అడుగుజాడ లో నడిచి ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు.

శనివారం  భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భద్రాచలం ఆధ్వర్యంలో భోగ బండారో కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి భద్రాచలం బంజారా కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ కార్యక్రమాని కి వచ్చిన ఆర్డీవో మరియు ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు బంజారా సాంప్రదాయపర కారం ఘనంగా స్వాగతం పలికారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ జాతీ ఐక్యత కోసం అందరం పాటుపడాలని, పిలుపునిచ్చారు. లంబాడీలు దేవుడిగా భావించి  సంత సేవాలాలును కొలుస్తారని,  సేవాలాల్ జంతుబలికి తీవ్ర వ్యతిరేకి అని, తల్లి దండ్రులను మహిళలను గౌరవించాలని ప్రజలకు ఆయన బోధించారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవజన్మ సార్ధకత చేకూర్చుకోవాలని సూచించేవారని, ఒక సంఘ సంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరి రక్షకుడు, జాతి ఉద్దారకుడు, భారత దేశంలో 10 కోట్ల కు పై చిలుకు జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15 శ్రీ సేవాలాల్ జయంతి సెలవు దినంగా ప్రకటించాలని కోరిన భద్రాచలం సేవాలాల్ సేన ఆహ్వాన కమిటీ సభ్యులు.  చత్రపతి శివాజీ, గురునానక్ , గౌతమ బుద్ధుడి లాంటి మహనీయులు ప్రజల జీవన విధానం  కొరకు ఏ విధంగా పాటుపడ్డారో, లంబాడి బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని, అటువంటి మహనీయుల కోవకు చెందిన వాడే సంత్ సేవలల్ మహా రాజ్ అని, మన భారత దేశంలోనే కాక కర్ణాటక నుండి ఉత్తరప్రదేశ్ వరకు రాజస్థాన్ నుండి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న బంజారా జాతి జీవన విధానం కొరకు ఆయన పాటుపడ్డారని, దేశంలోని గోరు బంజారాల కు స్ఫూర్తిని నింపిన మహానుభావుడు అని, సంచార జీవితం నుండి ప్రతి బంజారా తెగలను తండ జీవితం వైపు మళ్ళించారని, మద్యం మాంసాలను మాన్పించే ప్రయత్నం చేశాడని, బంజారా తెగల అభివృద్ధికి దేశమంతటా సంచారం చేసి హితబోధ చేశాడని ఆయన అన్నారు



అనంతరం గిరిజన సాంప్రదాయ నృత్యమైన బంజారా డాన్స్ ను, పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలను వారు తిలకించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్ డి ఓ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గన్య, దుమ్ముగూడెం తహసీల్దార్ మామిది అశోక్, ఏ టీ డి ఓ అశోక్, సి.సి రామ్ నాయక్, కల్లూరి వెంకటేశ్వర్లు, భద్రాచలం బంజారా సంఘ నాయకులు బాదావత్  బ్యాన్సీ లాల్, వాంకుడో కృష్ణ నాయక్, గోవింద్, భూక్యా రంగా, భూక్యా బాల్య నాయక్, బాణోత హరీష్ చంద్ర నాయక్, బాణోత్ రాముడు, బోద వీరన్న, భూక్యా శ్వేత, భూక్యా రంజిత్, ఎల్ వెంకటేశ్వర్లు, భూక్యా వెంకటేశ్వర్లు, మలోత్ భీమా,  భూక్యా సాయి కౌశిక్,  దేవ, రవి,మోహన్ లాల్,తర చంద్, , నాగులు, బి.వీరన్న ,బిచ్చ, తేజవత్ బలు, సరియా, ప్రిన్సిపాల్ వీరు నాయక్, కోటేశ్, బానోత్ మధర్, బాదావత్ రాంబాబు, బానోత్ హర్జి,  భూక్యా సింధు, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

























CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## ఎగుమతులతో భారత్ చరిత్ర


భారతదేశ ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఎగుమతుల్లో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లను సాధిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతమన్నారు. ఎగుమతుల పరంగా భారతదేశం చరిత్ర సృష్టించే దిశగా పయనిస్తోంది. ఈ విషయంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ సమాచారం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఎగుమతులు తొలిసారిగా రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లకు చేరువలో ఉంది. జూన్ 2025 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ఉల్లిపాయ, టమోటా, బంగాళాదుంపల ఉత్పత్తి పెరుగుతుందని భావిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అందించింది. భారత ఎగుమతులు పెరుగుతున్నాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ రాజ్యసభకు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలలో ఎగుమతుల్లో మంచి పెరుగుదల నమోదు చేసింది. ఈ సంవత్సరం కూడా పెరుగుదల కొనసాగుతుంది. "భారతదేశ చరిత్రలో తొలిసారిగా, మన ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను దాటుతాయి" అని గోయల్ ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శుక్లా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, భారతదేశ ఎగుమతులు పెరగుతున్నాయని స్పష్టం చేశారు. విదేశీ మారక నిల్వలు పడిపోవడంపై ఉన్న ఆందోళనలను గోయల్ తోసిపుచ్చారు. చాలా నెలలుగా ఇది స్థిరంగా 600 బిలియన్ డాలర్లపైన ఉందని ఆయన అన్నారు. అయితే, దేశీయ కొరత, అధిక డిమాండ్ కారణంగా కొన్ని దిగుమతులు అవసరమని మంత్రి అన్నారు. దిగుమతుల పెరుగుదల ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతం. దేశీయ వినియోగం పెరగడమే దీనికి కారణం. దిగుమతి చేసుకున్న వస్తువులలో పెట్రోలియం ఉత్పత్తులు, కోకింగ్ బొగ్గు, పప్పుధాన్యాలు, తినదగిన నూనెలు ఉన్నాయన్నారు. 'ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసి ప్రారంభించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ కాలంలో, దిగుమతులు స్పష్టంగా పెరుగుతాయి. ఒక ప్రాంతంలో దిగుమతులు పెరిగినప్పుడు, పరిశ్రమలు ఆ ప్రాంతం వైపు ఆకర్షితులవుతాయి. దీనివల్ల ఉపాధి పెరుగుతుంది. పెట్టుబడి కూడా పెరుగుతుంది. 2025-26 బడ్జెట్ మధ్యతరగతికి పన్ను ఉపశమనం కల్పించడం ద్వారా వినియోగ వ్యయాన్ని కూడా పెంచిందని కేంద్ర మంత్రి తెలిపారు. రాజ్యసభలో ఎగుమతుల అద్భుతమైన పనితీరును పియూష్ గోయల్ వివరించారు. దిగుమతులు పెరగడానికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కూడా ఎగుమతుల వేగం చెక్కుచెదరకుండా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అదే సమయంలో, 2024-25లో ఉల్లిపాయలు, టమోటా, బంగాళాదుంపలు సహా అనేక ఉద్యానవన పంటల ఉత్పత్తి పెరుగుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉల్లిపాయ ఉత్పత్తిలో గరిష్ట పెరుగుదల 19% ఉంటుంది. దీనితో పాటు, పండ్లు, తోటల పంటలు మరియు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అయితే, మొత్తం సాగు విస్తీర్ణం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువగా ఉంది. ఉల్లిపాయల విషయానికొస్తే, ఈ సంవత్సరం దాని ఉత్పత్తి 288.77 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది గత సంవత్సరం 242.67 లక్షల టన్నుల కంటే చాలా ఎక్కువ. టమోటా ఉత్పత్తి కూడా 215.49 లక్షల టన్నులుగా అంచనా వేశారు. బంగాళాదుంప ఉత్పత్తి 595.72 లక్షల టన్నులకు చేరుకుంటుంది. పండ్లలో, మామిడి, ద్రాక్ష, అరటి మంచి ఉత్పత్తి కారణంగా మొత్తం పండ్ల ఉత్పత్తి 1132.26 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. తోటల పంటల ఉత్పత్తి 179.37 లక్షల టన్నులుగా, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 119.96 లక్షల టన్నులుగా అంచనా వేశారు. వెల్లుల్లి, పసుపు ఉత్పత్తిలో కూడా పెరుగుదల నమోదైంది. మొత్తంమీద, ఉద్యానవన ఉత్పత్తి 2024-25లో 362.09 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా, ఇది గత సంవత్సరం కంటే 2.07% ఎక్కువ. అయితే, సాగు విస్తీర్ణం గత సంవత్సరం 29.09 మిలియన్ హెక్టార్ల నుండి ఈ సంవత్సరం 28.84 మిలియన్ హెక్టార్లకు తగ్గింది. మనదేశం నుంచి పెట్రోలియం, రత్నాలు, వ్యవసాయ రసాయనాలు, చక్కెర భారీగా ఎగుమతి అవుతున్నాయి. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, గత ఐదు సంవత్సరాలుగా ఈ విభాగాలు ప్రపంచ మార్కెట్లలో తమ వాటాను పెంచుకున్నాయి. 2018?2023 మధ్య ఎలక్ట్రికల్ వస్తువులు, న్యూమాటిక్ టైర్లు, ట్యాప్లు, వాల్వ్లు, సెమీకండక్టర్ పరికరాల ఎగుమతులు పుంజుకున్నాయి. 2023లో పెట్రోలియం ఎగుమతులు 84.96 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2018లో 6.45 శాతంగా ఉన్న భారతదేశ మార్కెట్ వాటా గత ఏడాది 12.59 శాతానికి పెరిగింది. 2018లో 16.27 శాతంగా ఉన్న రత్నాల గ్లోబల్ షిప్‌మెంట్‌లలో దేశం వాటా గత ఏడాది 36.53 శాతానికి పెరిగింది. ఇది 1.52 బిలియన్ డాలర్ల ఎగుమతులతో దేశాన్ని అగ్రస్థానానికి చేర్చింది.

# హెల్మెట్ వల్ల జుట్టు రాలిపోతోందా? ఇలా చేస్తే సేఫ్!

**ద్విచక్ర వాహనాలపై ప్రయాణించాలంటే హెల్మెట్ తప్పనిసరి**

**దానివల్ల తలపై చెమట పెరిగిపోయి, ఒత్తిడి పడి జుట్టు రాలిపోయే సమస్య**

**కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వెంట్రుకలు రాలిపోకుండా చూసుకోవచ్చని స్పష్టం చేస్తున్న నిపుణులు**



బైక్, స్కూటీ... ఏదైనా ద్విచక్ర వాహనం తీసుకుని రోడ్డెక్కామా... హెల్మెట్ తప్పనిసరి. ఏదో ట్రాఫిక్ చలానాలు పడతాయని కాదు. భద్రత దృష్ట్యా చూసినా హెల్మెట్ ధరించడం ఉత్తమం. అయితే... దీనివల్ల జుట్టు రాలిపోవడం వంటి సమస్యలు వస్తూంటాయి. దీనితో కొందరు హెల్మెట్ పెట్టుకోకుండా బండి నడుపుతుంటారు. అది ప్రమాదకరం. అయితే హెల్మెట్ ధరిస్తూ కూడా... జుట్టు రాలిపోకుండా, దెబ్బతినకుండా చూసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో చూద్దామా...

**ఒక కాటన్ వస్త్రం ధరించండి**

హెల్మెట్ ధరించడానికి ముందే.. ఒక కాటన్ వస్త్రాన్ని తలపై కప్పుకుని, దానిపై హెల్మెట్ ధరించాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల హెల్మెట్ తో నేరుగా వెంట్రుకలపై పడే ఒత్తిడి, రాపిడి తగ్గుతాయని వివరిస్తున్నారు. అదే సమయంలో తలపై ఏర్పడే చెమటను ఆ కాటన్ వస్త్రం పీల్చుకుంటుందని చెబుతున్నారు. ఇలా చేస్తే వెంట్రుకలు రాలకుండా ఉంటాయని పేర్కొంటున్నారు.

**జుట్టు తడిగా ఉన్నప్పుడు హెల్మెట్ వద్దు...**

తలస్నానం చేయడం వల్లగానీ, మరేదైనా కారణంతోగానీ జుట్టు తడిచి ఉన్నప్పుడు అలాగే హెల్మెట్ ధరించి ప్రయాణం చేయవద్దని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల వెంట్రుకలు తెగిపోయి, రాలిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. అలాగని హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని, జుట్టును ఆరబెట్టుకుని హెల్మెట్ పెట్టుకోవాలని సూచిస్తున్నారు.

**హెల్మెట్ ను తరచూ శుభ్రం చేయండి...**

మనం హెల్మెట్ ను ధరించినప్పుడు తలపై ఏర్పడే చెమట, నూనె వంటివి... హెల్మెట్ లోపలి భాగానికి అంటుకుంటాయి. దీనితో మురికిగా మారుతుంది. బ్యాక్టీరియా, ఫంగస్ వంటివి పెరుగుతాయి. దీని కారణంగా మనం జుట్టును ఎంత శుభ్రంగా చూసుకున్నా... హెల్మెట్ కారణంగా మళ్లీ బ్యాక్టీరియా, ఫంగస్ వంటివి సోకుతాయి. వెంట్రుకలు రాలిపోవడానికి కారణమవుతాయి. హెల్మెట్ ను తరచూ శుభ్రం చేసుకుంటే ఈ సమస్యలు ఉండవు.

**కుదుళ్ల వరకు శుభ్రం చేసుకోండి**

హెల్మెట్ ధరించినప్పుడు తలపై చెమట ఏర్పడటం సాధారణమే. తరచూ హెల్మెట్ పెట్టుకుని ఎక్కువ దూరాలు, లేదా ఎక్కువ సమయం ప్రయాణించేవారిలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. అలాంటి వారు తరచూ తలస్నానం చేయడమేకాదు.. వెంట్రుకల కుదుళ్ల నుంచీ మురికి పోయేలా మర్దన చేసుకుంటూ, తగిన షాంపూ వాడుతూ ఉండాలి. ఇది వెంట్రుకలు రాలడాన్ని తగ్గిస్తుంది.

**మంచి కండిషనర్, ఆయిల్ వాడండి**

వెంట్రుకలకు మంచి కండిషనర్ లేదా హెయిర్ ఆయిల్ వినియోగించాలి. దీనివల్ల వెంట్రుకల కుదుళ్ల నుంచీ తేమ అందుతుంది. వెంట్రుకలు ఎండిపోయి, పెళుసుబారి తెగిపోవడం వంటి సమస్యలను తగ్గించవచ్చు.

# చర్మంపై ఈ లక్షణాలు కనిపిస్తే... అధిక కొలెస్ట్రాల్ కావొచ్చు!

**ఇటీవలి కాలంలో పెరుగుతున్న అధిక కొలెస్ట్రాల్ బాధితులు**

**మారిన జీవన శైలి, ఫ్యాటీ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడమే దీనికి కారణం**

**అధిక కొలెస్ట్రాల్ ఉంటే చర్మంపై కొన్ని లక్షణాలు కనిపిస్తాయంటున్న వైద్య నిపుణులు**

**ముందుగానే గుర్తించి జాగ్రత్త తీసుకుంటే సమస్యల నుంచి బయటపడవచ్చని సూచనలు**

ఏమాత్రం శారీరక శ్రమ లేని జీవన శైలి, దానికితోడు అధికంగా ఫ్యాట్ ఉన్న ఆహారం తీసుకోవడంతో చాలా మందిలో అధిక కొలెస్ట్రాల్ సమస్య తలెత్తుతోంది. ఇది మధుమేహం, గుండె జబ్బులకూ దారితీస్తోంది. అయితే అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారిలో చర్మంపై కొన్ని రకాల లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. వాటిని గుర్తించి ముందే జాగ్రత్తపడితే... అధిక కొలెస్ట్రాల్ ను నియంత్రించుకోవచ్చని, గుండె జబ్బుల బారిన పడకుండా ఉండవచ్చని స్పష్టం చేస్తున్నారు. అధిక కొలెస్ట్రాల్ తో చర్మంపై కనిపించే సమస్యలు ఇవే...



**కాళ్లపై చర్మం రంగు మారడం...**

అధిక కొలెస్ట్రాల్ సమస్య మొదలైన వారిలో కాళ్ల దిగువ భాగాన చర్మం రంగు మారుతుంది. అక్కడి చర్మం మిగతా భాగాలతో పోలిస్తే... పాలిపోయి, మెరుస్తూ కనిపిస్తుంటుంది. లేదా ఎరుపు రంగులో పాలిపోయిన మచ్చల్లా ఏర్పడుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. కాలిలోని రక్త నాళాల్లో, చర్మంలో కొలెస్ట్రాల్ పేరుకుపోతూ ఉండటమే దీనికి కారణం అవుతుందని వివరిస్తున్నారు.

**చర్మంపై చిన్నపాటి బొడిపెలు...**

కొలెస్ట్రాల్ పరిమితికి మించి ఉన్నవారిలో చర్మంపై పసుపు లేదా నారింజ రంగులో చిన్నని బొడిపెలు ఏర్పడుతాయి. ఎక్కువగా మోచేతులు, మోకాళ్లు, చేతులపై ఇతర భాగాల్లో ఇవి కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. చర్మంలో కొలెస్ట్రాల్ నిల్వ అవుతూ ఇలాంటి బొడిపెలు ఏర్పడుతాయని వివరిస్తున్నారు.

**కను రెప్పలు, కళ్ల దిగువన పసుపు రంగు చారలు**

కళ్ల దిగువన, కనురెప్పలతోపాటు చుట్టుపక్కల భాగాల్లో లేత పసుపు రంగులో చారలు రావడం, అవి కాస్త ఉబ్బెత్తుగా ఉండటం అధిక కొలెస్ట్రాల్ కు లక్షణమని నిపుణులు సూచిస్తున్నారు. దీనిని 'జ్సాంతెలెస్మా'గా పిలుస్తారని వివరిస్తున్నారు.

**చర్మంపై జిగురులా, మెత్తగా ఏర్పడటం...**

శరీరంపై పలుచోట్ల చర్మంపై మెత్తగా, జిగురుగా ఉండే భాగాలు ఏర్పడటం కొలెస్ట్రాల్ పరిమితికి మించిపోయిందని అర్థమని నిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరం వెనుక భాగంలో వీపు, నడుము కింది భాగంలో ఎక్కువగా ఏర్పడుతాయని వివరిస్తున్నారు.

**కనుపాప పాలిపోవడం, బూడిద రంగులోకి మారడం...**

కంటి పాప చుట్టూ తెలుపు, బూడిద రంగు, లేదా లేత నీలి రంగులో రింగ్స్ ఏర్పడటం, కనుపాప పాలిపోయినట్టు కనిపించడం కూడా అధిక కొలెస్ట్రాల్ కు సూచిక అని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా యుక్త వయసు వారిలో ఈ లక్షణం ఎక్కువగా కనిపిస్తుందని వివరిస్తున్నారు.

**గాయాలు మానడంలో ఆలస్యం...**

అధిక కొలెస్ట్రాల్ కారణంగా రక్త నాళాల్లో రక్తం సరఫరా మందగిస్తుందని, దీనివల్ల శరీరానికి అయిన గాయాలు మానడానికి ఎక్కువ సమయం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చేతులు, కాళ్లపై గాయాలు మానడానికి అధిక సమయం పడుతుందని వివరిస్తున్నారు.

**నలుపు రంగు ప్యాచ్ లు ఏర్పడటం...**

చర్మంపై కాస్త మందంగా, నలుపు రంగులో ప్యాచ్ లు ఏర్పడటం అధిక కొలెస్ట్రాల్ లక్షణమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా మెడ, బాహుమూలాలు, జననావయవాల చుట్టు పక్కల ప్రాంతాల్లో ఇలా ఏర్పడుతాయని... అధిక కొలెస్ట్రాల్, మధుమేహానికి ఇవి సూచిక అని వివరిస్తున్నారు.

**ఈ అంశాలను గమనించండి**

పైన చెప్పిన లక్షణాలు ఇతర వ్యాధులు, ఆరోగ్య సమస్యల కారణంగా కూడా తలెత్తే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు తప్పనిసరిగా వైద్య నిపుణులను సంప్రదించి, తగిన సూచనలు తీసుకుని పాటించాలని పేర్కొంటున్నారు.

# వారసురాలు అక్కడా లాంచ్ అయ్యేదెప్పుడు?



అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కుమార్తె జాన్వీ కపూర్ తొలుత కోలీవుడ్ లో లాంచ్ అవుతుందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. అమ్మడు 'ధడక్' తో బాలీవుడ్ కి ఎంట్రీ ఇవ్వక ముందే మామ్ లా సౌత్ ఇండస్ట్రీ నుంచి నార్త్ కి వెళ్తుం దని ప్రచారం జరిగింది. తల్లి సెంటిమెంట్ ని రిపీట్ చేసి దేశంలో పెద్ద స్టార్ అవుతుంద ని..దానికి సంబంధించిన ప్లానింగ్ అంతా బ్యాకెండ్ లో డాడ్ బోనీ కపూర్ చేస్తున్నాడని మీడియా కథనాలు ఓ రేంజ్ లో వెడెక్కించాయి. కానీ అమ్మడు సైలెంట్ గా టాలీవుడ్ లో 'దేవర' తో లాంచ్ అయి ట్విస్ట్ ఇచ్చింది. విషయం కన్ఫమ్ అయిన తర్వాత మాత్రం జాన్వీపై మంచి హైప్ క్రియేట్ అయింది. మామ్ లాగే టాలీవుడ్ కి కనెక్ట్ అయిపోతుందని భావించారంతా. కానీ 'దేవర' విషయంలో అది జరగలేదు. పైపెచ్చు విమర్శలు ఎదుర్కుంది. పాత్ర పరంగా..నటన పరంగా జాన్వీ తెలుగు ఆడియన్స్ కి కనెక్ట్ అవ్వలేదు. మరి ఆర్సీ 16 తోనైనా విమర్శలకు చెక్ పెడుతుందేమో చూడాలి. ఈ నేపథ్యంలో జాన్వీ కోలీవుడ్ ఎంట్రీ ఎప్పుడు ఉంటుందనే అంశం మళ్లీ తెరమీదకు వస్తుంది. సొగసరి తమిళ్ లో ఎప్పుడు లాంచ్ అవుతుందంటూ కోలీవుడ్ మీడియాలో కథనాలు మొదలయ్యాయి. మామ్ శ్రీదేవి కోలీవుడ్ లోనూ సంచలనమైన తారగా వెలిగిన నేపథ్యంలో తమిళ సినిమాల్లోనూ తనయ నటించాలని అభిమానులు ఆశపడు తున్నారు. మరి వాళ్ల కోరిక జాన్వీ ఎప్పుడు తీరుస్తుందో చూడాలి. ప్రస్తుతానికి జాన్వీ కపూర్ టాలీవుడ్, బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తోంది. కోలీవుడ్ ఆలోచన చేస్తున్నట్లు ఎక్కడా కనిపించలేదు. దేవర సినిమా విషయంలో విమర్శలు ఎదుర్కున్న నేపథ్యంలో తదుపరి సినిమాతో వాటిని తొలగిం చుకోవాలని కష్టపడుతుంది. ఆర్సీ 16 తో నటిగా తెలుగింట ఫేమస్ అవ్వాలని చూస్తోంది. పైగా తెలుగు సినిమా పాన్ ఇండియా క్రేజ్ నేపథ్యంలో కొన్నాళ్ల పాటు ఇక్కడే సినిమాలు చేస్తే బాగుండనే ఆలోచనలో ఉన్నట్లు సన్నిహితుల నుంచి అందుతోన్న సమాచారం.

## అవ్నీత్ కౌర్: ఎ పర్ఫెక్ట్ స్టైలిష్ మూమెంట్స్



## నేహా మాలిక్: పూజ్యమైన అందమైన మరియు నలుపు ట్రెండింగ్ దుస్తులు



# పవన్ కళ్యాణ్ కు పెద్ద అభిమానిని



మిగతా హీరోయిన్లలా సాయి పల్లవి గ్లామరస్ హీరోయిన్ కాదు. పెద్ద అందగత్తె కూడా కాదు. స్క్రీన్ పై గ్లామర్ షో చేయదు. అయినా తన నేచురల్ పెర్ఫార్మెన్స్, డ్యాన్స్ కు ఎంతో మంది ఫ్యాన్స్ ఉన్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది సాయి పల్లవి. మొదటి సినిమాతోనే ఆమె అందరినీ ఫిదా చేసేసింది.ఫిదా తర్వాత నుంచి ఇప్పటివరకు సాయి పల్లవి ప్రతీ సినిమాతోనూ తనదైన ముద్ర వేసుకుంటూ నటిగా చాలా ఉన్నత స్థాయికి ఎదిగింది. నాగ చైతన్య హీరోగా సాయి పల్లవి హీరోయిన్ గా రీసెంట్ గా వచ్చిన తండేల్ సినిమా పెద్ద హిట్ అయిన విషయం తెలిసిందే. ఈ సినిమా మంచి మౌత్ టాక్ తో బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తుంది.అందరి హీరోయిన్ల లాగా పెద్ద స్టార్ తో ఛాన్స్ వచ్చిందంటే వెంటనే సినిమాను ఒప్పుకునే టైప్ కాదు సాయి పల్లవి. కథలో తన పాత్రకు ఎంత ప్రాధాన్యత ఉంది? ఆ సినిమా చేశాక ఆడియన్స్ తనని ఎలా రిసీవ్ చేసుకుంటారు ఇలా ఎన్నో ఆలోచించాకే సాయి పల్లవి ఒక సినిమాను ఓకే చేస్తుంది. తండేల్ సినిమాలో తన నటనను చూసి ఆడియన్స్ పల్లవిని ఎంతో మెచ్చుకుంటున్నారు.ఇదిలా ఉంటే రీసెంట్ గా తండేల్ ప్రమోషన్స్ లో భాగంగా సాయి పల్లవి టాలీవుడ్ లో తనకు ఇష్టమైన నటుడెవరో తెలిపింది. అతను మరెవరో కాదు, టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఆయన పెద్ద సూపర్ స్టార్ అయి కూడా ఎంతో సింపుల్ గా ఉంటూ హుందాగా మాట్లాడటంతో పాటూ నలుగురికి సాయం చేస్తారని, అందుకే పవర్ స్టార్ కు తాను పెద్ద అభిమానినని సాయి పల్లవి వెల్లడించింది.ప్రస్తుతం తండేల్ సినిమా సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న సాయి పల్లవి తర్వాత తెలుగులో ఏ సినిమా చేయనుందనేది ఇంకా అనౌన్స్ చేయలేదు. బాలీవుడ్ లో మాత్రం సాయి పల్లవి రణ్‌బీర్ కపూర్ తో కలిసి నితీష్ తివారీ దర్శకత్వంలో రామాయణం చేస్తుంది. అయితే సాయి పల్లవిని టాలీవుడ్ లో తన ఫ్యాన్స్ అంతా ముద్దుగా లేడీ పవర్ స్టార్ అని పిలుచుకుంటూ ఉంటారన్న విషయం తెలిసిందే.